


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 27 ఏప్రిల్ 2025

పేజీలు 8




సమావేశంలో కుర్చీలు విసేరుకుంటున్న దృశ్యం



మేయర్ పోడియం వద్ద నిరసన చేస్తున్న కార్పొరేటర్లు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రతి మూడు నెలలకోసారి నగర మేయర్ బివై రామయ్య అధ్యక్షతన నగరపాలక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తారు. ఈ మేరకు శనివారం ఎస్‌బిఐ కాలనీలోని నగరపాలక కొత్త కౌన్సిల్ హాల్ నందు మేయర్ బివై రామయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమా వేశం రసాభసాగా సాగింది. ఈ సమావేశంలో ముందుగా జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ముష్కరు ల దాడిలో మృతిచెందిన 28మందికి, ఇటీవల మృతి చెందిన 38వ వార్డు కార్పొరేటర్ గిప్సన్ ఆత్మలకు శాంతిచేకూరాలని2ని॥లుమౌనం పాటించారు. అనంతరం మొదటిసారిగా సర్వసభ్య సమావేశానికి వచ్చిన కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజును వేదికపై సత్కరించారు.

మిగతా 2లో

- కార్పొరేటర్లు అంటే అంత నిర్లక్ష్యమా..
- కుర్చీ విసిరేసిన కార్పొరేటర్

# రసాభాసాగా మారిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



వాగ్వివాదం చేసుకుంటున్న కార్పొరేటర్లు



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

### అహోబిలంలో

## మహా సుదర్శన హోమం

**-రంగారావు గోష్టి ఆధ్వర్యంలో అన్నదానం**

**-ఎగువ అహోబిలంలో సందడి వాతావరణం**



హోమం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు,వేద పండితులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో కొలువైన వరాహ సన్నిధిలో వరాహ జయంతి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహో త్సవంలో భాగంగా మహా సుదర్శన హోమ ం మరియు నవ కలశ తిరుమంజనం నిర్వహించారు. అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు కిడాంబి వేణు గోపాలన్‌స్వామి ఆధ్వర్యంలో జ్వాల నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మ వాళ్లకు, వరాహనరసింహ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థానం ఆవరణంలో

మిగతా 2లో

### అవయవదానానికి

## ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- కిమ్స్ ఆసుపత్రిలో 50 కి పైగా కిడ్నీ మార్పిడీలు
- లక్షమందితో అవయవదానానికి శ్రీకారం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** అవయవ దానంతో మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వవచ్చుని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. శనివారం నగరంలోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవయవ దానం పై నిర్వహించిన అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కిమ్స్ ఆసుపత్రుల సిఎండి డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు, డిఎం అండ్‌హెచ్‌ఓ శాంతికళ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుతో

మిగతా 2లో




ఆర్గాన్ డొనేషన్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్

### శ్రీశైల క్షేత్ర ఆధ్యాత్మిక, పర్యాటక రంగ అభివృద్ధికి

## నివేదికలు ఇవ్వండి

- శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి, చిత్రంలో జేసీ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీశైల మహా క్షేత్రాన్ని క్షేత్ర పరిసరాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేయాలని, అందుకు అనుగుణంగా అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో

మిగతా 2లో

### దొంగతనం కేసులో

## నిందితులు అరెస్టు

- దొంగతనం చేసిన సొత్తు,దొంగతనానికి వాడిన రంపం,రాడ్డు, మోటర్ సైకిళ్లు స్వాధీనం
- యూట్యూబ్‌లో చూసి దొంగతనానికి పాల్పడిన నిందితులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 13న 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయి వైభవ్‌నగర్‌లో నివసిస్తున్న ఆర్టీసి డిపో-1 మేనేజర్ సర్థార్ హుస్సేన్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు దొంగలను పట్టుకుని దొంగలించబడిన సొత్తు మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

మిగతా 2లో



సొత్తును పరిశీలిస్తున్న ఎస్పీ

సూర్య



# రసాభాసాగా మారిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

(మొదటి పేజి తరువాయి)

అనంతరం అజెండా మొదలు పెట్టగానే 8వ వార్డు కార్పొరేటర్ పరమేష్ కల్పించుకుని మేయర్ రామయ్య ఆయన వార్డుకు కోట్లాది రూపాయలు కేటాయించుకున్నారని మా వార్డులకు నిధులు కేటాయించమంటే వైకాపా కండువా కప్పుకుంటే మీ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని అవహేళన చేయడం జరిగిందని కనీసం మా వార్డులో కౌన్సిల్ హాల్ నిర్మాణం చేపట్టాలని అడుగుతున్నా పట్టించుకోవడం లేదని మేయర్‌ను నిలదీశారు. అదే సమయంలో 4వ వార్డు కార్పొరేటర్ అర్షియా పర్వీన్ గత సమావేశంలో వచ్చిన సమస్యలను మినిట్స్ బుక్‌లో నమోదు చేశారా నమోదు చేసి ఉంటే వాటిలో ఎన్ని సమస్యలు పరిష్కరించారని ప్రశ్నించారు. మరొకపక్క 40వ వార్డు కార్పొరేటర్ విక్రమ సింహారెడ్డి సమస్యలను పరిష్కరించాలని అడిగితే సమాధానం చెప్పకపోతే మేమందరం ఇక్కడ ఉండడం కరెక్టు కాదని అందరం వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోదామని మిగతా వైసిపి కార్పొరేటర్లకు తెలుపగా అందరు లేచి మేయర్ పోడియం వద్దకు వచ్చారు. ఆ తర్వాత కొద్దిసేపటికే 4వ వార్డు కార్పొరేటర్ అర్షియా పర్వీన్ మినిట్స్ బుక్‌ను అమలు చేస్తున్నారా లేదా అని మేయర్‌ను నిలదీస్తుంటే మరొకపక్క 8వ వార్డు కార్పొరేటర్ పరమేష్ ఆమె మాట్లాడుతుంటే ఆమెకు అడ్డుపడుతుండగా 10వ వార్డు కార్పొరేటర్ యూనుస్ బాషా అసహనం వ్యక్తం చేస్తూ సమావేశమా ఇది ఏంటి అని సహనం కోల్పోయి అందరు బయటకు వెళ్లండి అంటూ కుర్చీని విసిరేశారు. అనంతరం 20వ వార్డు కార్పొరేటర్ నాగలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ కల్లూరు పరిధిలోని 16వార్డులలో నీటి సమస్య అధికంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వచ్చే సమావేశం నాటికి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా ప్రస్తుతం వార్డుల్లో నీరు రావడం లేదని ఎస్ఈతో పాటు డిఈ, ఏఈలను అడిగినా ఎవ్వరూ



బయటకు పోవడానికి ప్రయత్నం చేస్తున్న కార్పొరేటర్లు

పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండ ఈ సమస్యపై కార్పొరేషన్ ఆఫీస్‌కు వెళ్లి అధికారులను కలువగా కార్పొరేటర్ అన్న గౌరవం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అలాగే ఆయా వార్డుల్లో జరిగే అభివృద్ధి పనుల గురించి కార్పొరేటర్లకు తెలపడం లేదని, ఉల్చాల రోడ్డు వై జంక్షన్‌కు శ్రీశ్రీ చత్రపతి శివాజీ మహరాజ్ సర్కిల్‌గా నామకరణం చేసిన సంగతి అజెండా కాపీలను చూసి తెలుసుకోవాల్సి వస్తుందని డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక వాపోయారు. అనంతరం నాగలక్ష్మిరెడ్డి కల్పించుకుని మాట్లాడుతూ ఏ సమస్యనైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కార్పొరేటర్లు అంటే అంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. కార్పొరేటర్ల సమస్యలను మినిట్స్ బుక్‌లో నమోదు చేసి ఆ తర్వాత నిర్వహించే సమావేశంలో ఆయా వార్డుల సమస్యలను పరిష్కరించమని తెలిపిన తర్వాతనే సమావేశాన్ని నిర్వహించాలని లేకపోతే సమావేశాన్ని నిర్వహించవద్దని అందరు కార్పొరేటర్లు ముక్తకంఠంతో తెగేసి చెప్పారు. ఈ సమావేశంలో కమీషనర్ రవీంద్రబాబు, అడిషనల్ కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్న రాముడు, ఎస్ఈ రాజశేఖర్, పిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, డిఈలు, ఏఈలు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

(మొదటి పేజి తరువాయి)



జ్యోతి ప్రజ్వళన చేస్తున్న కలెక్టర్, కిమ్స్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్

కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ అవయవదానం కేవలం దానం కాదని కొన్ని జీవితాల్లో వెలుగును నింపే ఆచరణ అని అన్నారు. అవయవాలను దానం చేయడం ద్వారా అవసరమైన వారికి కొత్త జీవితం దొరుకుతుందని మరణించడం తర్వాత కూడా బ్రతికుండే అవకాశం కలిగి ఉంటుందన్నారు. కిమ్స్ ఆసుపత్రి వారు ఇప్పటివరకు 50కిపైగా కిడ్నీలను మార్పిడి చేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. శరీరంలో ఒక భాగాన్ని తీసి ఇవ్వడం చిన్నవిషయం కాదని ప్రేమ, మానవత్వం కోణంలో అవయవదానం సాధ్యమని అన్నారు. అనంతరం కిమ్స్ గ్రూప్స్ ఆసుపత్రుల సిఎండి డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు మాట్లాడుతూ కర్నూలు ప్రాంతంలో ఎప్పటి నుంచో వైద్య సేవలకు మా ఆసుపత్రి పేరుగాంచిందన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఆధునిక వైద్య సదుపాయాలు అవసరమని తమ యాజమాన్యం గుర్తించి ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. రాయలసీమ వాసులకు మా సేవలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పటిదాకా 50కిపైగా కిడ్నీలు మార్పిడిలు చేయడం జరిగిందని అందులో 96శాతం విజయాల రేటు ఉందని తెలిపారు. అనంతరం ఆయన అవయవదానాన్ని చేస్తానని జీవన్‌ధాన్ వెబ్‌సైట్‌లో తన పేరును నమోదు చేసుకుని అందరికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా మహేశ్వరరావు, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ బాలసుబ్రమణ్యం, కిమ్స్ ఆసుపత్రి సిఓఓ డాక్టర్ సునీల్ సేపూరి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాదర్శకంగా బదిలీలు - ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎక్కువకాలం ఒకే పోలీస్‌స్టేషన్‌లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న 154మంది పోలీసులకు పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో బదిలీల ప్రక్రియను చేపట్టారు. 154మంది పోలీసుల్లో 12మంది ఏఎస్ఐలకు, 24మంది హెడ్ కానిస్టేబుళ్లకు, 118మంది కానిస్టేబుళ్లకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీలు చేసినట్లు ఎస్పీ



బదిలీ ప్రక్రియలో పాల్గొన్న పోలీసులు

తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణాల్లో పనిచేస్తున్న వారిని రూరల్ పోలీస్‌స్టేషన్లకు రూరల్ ఏరియాలో పనిచేస్తున్న వారిని పట్టణాలకు బదిలీ చేయడం జరిగిందన్నారు. స్పౌస్, అనారోగ్యంతో ఉన్న పోలీస్ సిబ్బందికి మినహాయింపు ఇచ్చి వారు కోరుకున్న చోటుకు బదిలీ చేసినట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డిపిఓ ఏఓ విజయ్ కుమార్ నాయుడు, ఎస్‌బి సిఐ తేజమూర్తి, ఎస్‌బి ఎస్ఐలు ఖాజావలి, వేణుగోపాల్ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**
నగరంలోని ఢీమార్టు వెనుక భాగంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారంతో నాల్గవ పట్టణ ఎస్ఐ మోహన్ కిశోర్ కుమార్‌రెడ్డి దాడి చేసి 40క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఢీమార్ట్ వెనుక ఓ కొట్టంలో వ్యాపారి డీలర్ల వద్ద, ప్రజల వద్ద తక్కువ రేటుకు రేషన్ బియ్యాన్ని కొని ఏపి39విసి 536 2అనే బొలోరో మ్యాక్స్ వాహనంలో 80ప్యాకెట్లలో(40క్వింటాళ్లు) ఉన్న వాహనాన్ని, డ్రైవర్ సద్దాంను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. శనివారం పట్టుకున్న బియ్యాన్ని కల్లూరు ఆర్ఐ ద్వారా పంచనామ నిర్వహించి కలెక్టరేట్ వెనుక భాగా న ఉన్న సివిల్ సప్లయ్ గోడౌన్‌కు బియ్యాన్ని తరలించినట్లు తెలిపా రు. డ్రైవరును అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలి పారు. ఈ బియ్యం ఎక్కడికి తరలిపోతున్నాయన్నది తదుపరి విచారణలో విచారిస్తామన్నారు.




పట్టుబడిన బొలోరో వాహనం

# అహోబిలంలో మహా సుదర్శన హోమం

(మొదటి పేజి తరువాయి)



సుదర్శన హోమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉభయదారులుగా శ్రీ రంగారావు గోష్టి సభ్యులు ఆళ్లగడ్డ డిఈఈ రవికాంత్ చౌదరి, ఉప్పల ప్రసాద్, మెడికల్ చంద్ర, కూరపాటి చంద్ర, ఆళ్లగడ్డ ఏఈ వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకురం గారావుగోష్టిఆధ్వర్యంలో ప్రధానార్చకులచే 400మందికిఅన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

**ఎగువ అహోబిలంలో సందడి వాతావరణం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలం భక్తజన సంద్రంగామారింది. శనివారం పావన నరసింహ స్వామి (పాములేటయ్య) వారోత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చారు. దీనికి తోడు పాఠశాలలకు , కళాశాలలకు వేసవి సెలవులు రావడంతో లక్ష్మి నరసింహ స్వామి దర్శనార్థం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వాహనాల రద్దీతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది.

### శ్రీశైల క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక రంగ అభివృద్ధికి

# నివేదికలు ఇవ్వండి

(మొదటి పేజి తరువాయి)

కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీశైలం క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీశైల దివ్య క్షేత్రంతో పాటు చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపిందిస్తున్నామని అన్నారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం మూడు రోజుల పాటు శ్రీశైలం ప్రాంతంలోనే ఉండి పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రకృతి అందాలను దర్శించేందుకు వీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. శ్రీశైలం వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి, క్యూలైన్లు, రవాణా, పార్కింగ్, ఇతర మౌళిక సదుపాయాలు, తదితర 9 రకాల కాన్సెప్ట్‌లతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే సున్ని పెంట ప్రాంతంలో గుర్తించిన 178 ఎకరాల రెవెన్యూ భూముల్లో 50 ఎకరాలు పర్యాటక శాఖకు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇరిగేషన్‌కు సంబంధించిన 1468.52ఎకరాల ఇరిగేషన్ భూముల్లో 719 ఎకరాలు వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రాము నాయక్, డీఎఫ్‌వో సాయిబాబా, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, ఆత్మకూరు ఆర్డీవో అరుణజ్యోతి, ఇరిగేషన్ ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివిఎం లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితులు అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

శనివారం పట్టుబడిన నింధితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లిన సందర్భం చూసుకుని షేక్షావలి(స్పైస్ డాభాలో పని చేసే యువకుడు) తనతో పాటు చట్టంతో విభేదించిన 5మంది బాలురును జత చేసుకుని ఎలాగైనా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో యూట్యూబ్ వీడియోలు చూసి తాళంను విరగగొట్టుటకు వీలుగా ఒక నూనె డబ్బా, రంపం, ఇనుప రాడ్డును సిద్ధం చేసుకుని 2మోటారు సైకిళ్ల మీద సాయి వైభవ్‌నగర్‌కు రాత్రి 1గంటకు చేరుకున్నారు. చుట్టుపక్కల ఎవరు గమనించడం లేదని తెలుసుకుని తాళంకు నూనె పోసి తాళం పగలగొట్టి ఇంట్లో రూ.20లక్షలు విలువైన 27తులాల బంగారం, 35తులాల వెండి ఆభరణాలు దొంగలించి మోటర్‌సైకిళ్లపై పారిపోయి దొంగలించిన సొత్తులను భాగాలు వేసుకుని పంచుకున్నారు. బాధితుడు సర్దార్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పిఎస్‌లో క్రైం.నం 147/2025కింద కేసు నమోదు చేసి సాంకేతిక ఉపకరణాల సహాయంతో దర్యాప్తు చేపట్టామన్నారు. పూర్తి సమాచారం మేరకు కర్నూలుకు చెందిన షేక్షావలితో పాటు 5గురు బాలురును నంద్యాల చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకుని వారిని సోదా చేయగా వారి వద్ద నుండి దొంగతనం చేసిన సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రంపం, రాడ్డు, 2మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నింధితుల గురించి పరిశీలించగా ఇద్దరు బాలురు ఇంతకుముందే 2దొంగతనాల్లో పాల్గొన్నట్లు తెలిసిందన్నారు. పై బాలురందరు అల్లరి,చిల్లరగా తిరుగుతూ జల్సాలకు అలవాటు పడినట్లు గుర్తించామన్నారు. వారిని న్యాయస్థానం ముందు హాజరు పెట్టడం జరుగుతుందని, రికవరీ సొమ్మును డిపో మేనేజర్‌కు అందచేస్తామని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి ప్రతిభ చూపి డిఎస్పీ బాబు ప్రసాద్, త్రీటౌన్ సిఐ శేషయ్య, సిఐ నాగ శేఖర్, హెచ్‌సిలు చెన్నన్న, సుంకన్న, రంగారావు, పిసిలు నాగరాజు, కిశోర్, నాగేశ్వరరావు,చంద్రబాబునాయుడు, నాగరాజు, తిరుమలేష్, పరుశురాముడు, వీరబాబులను ఎస్పీ అభినందించి రివార్డులు అందచేశారు.




వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

# విద్యార్థినినీ శాలువతో సన్మానించిన సబ్ కలెక్టర్



విద్యార్థినీకి డైరీని అందజేస్తున్న సబ్ కలెక్టర్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ పరిధిలో ఉన్న ఏపి మోడల్ స్కూల్లో చదువుతున్న పదో తరగతి ఫలితాల్లో 544/600 మార్కులు వచ్చాయి. గ్రామానికి చెందిన తలారి రఘువీరా నాయుడు, కూతురు తలారి గీతాంజలి టెన్త్ ఫలితాల్లో 600/544 మండల టాపర్‌గా మార్కులు వచ్చినందుకు శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గీతాంజలి కుటుంబ సభ్యులతో సబ్ కలెక్టర్ భరద్వాజ్‌ను కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, మీలాంటి మహిళలు గొప్ప చదువులు చదివి జిల్లాకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం గీతాంజలికి డైరీని అందజేసి అభినందించారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి 3.45ఎకరాలు భూమి అప్పగింత



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధి లోని గవిగట్టు. వీకలబెట్టా గ్రామాలమధ్య రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి గాను గవిగట్టు గ్రామం రైతులు నుండి సేకరించిన 3.45ఎకరాలు భూమిని శుక్రవారం పెద్దకడబూరు మండల రెవెన్యూ అధికారులు రైల్వే శాఖ అధికారులకు అప్పగించడం జరిగిందని మండల తాహాశీల్దారు గీతా ప్రియదర్శిని శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జెర్మియా. రైల్వే శాఖ అధికారులు. ఎస్. ఐ. నిరంజన్ రెడ్డి. ఎఎస్ఐ శివరాములు. విఆర్వో నారాయణరెడ్డి. మండల ఇంచార్జీ సర్వేరు అళ్ళప్ప. గ్రామ సర్వేర్ బాలు. గవిగట్టు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంబగిరి స్వామికి శని త్రయోదశి పూజలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** సుద్ధమల్ల గ్రామంలో వెలసిన సద్దలక్ష్మి సమేత కంబగిరి నరసింహ స్వామి వారికి శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కమలేష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలమాలలతో ప్రత్యేక అలంకరణ గావించారు. సామూహిక కుంకుమార్చన, గీతాపారాయణం, విష్ణ సహస్ర నామం ఏర్పాటు చేశారు. గ్రామం నుంచే కాకుండా నర్సిపల్లె, అల్లూరు, మాయలూరు, ఉయ్యలవాడ నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సిపల్లె గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం సిబ్బంది భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అలాగే ఆర్ జంబులదిన్నె గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు కీర్తి లక్ష్మిణ స్వామి తెలిపారు. పాల్గొన్న భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశామని అన్నారు.





# అప్రమత్తతోనే కంటి చూపు భద్రం

**డాక్టర్లు గౌడప్ప గౌడ్, హేమంత్ కుమార్ లు**
**ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆర్. కే కంటి వైద్యాశాలలో 50 మందికి ఆపరేషన్లు**




మాట్లాడుతున్న డాక్టర్ హేమంత్ కుమార్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కంటి చూపు కాపాడుకునేందుకు సరైన సమయంలో పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ గౌడప్ప గౌడ్, ఆర్కే కంటి వైద్యశాల డాక్టర్ హేమంత్ కుమార్ లు పేర్కొన్నారు. స్థానిక ఆర్ కే కంటి వైద్యాశాలలో ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా దాదాపు 50 మందికి ఆపరేషన్లు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌడప్ప మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవా ద్వారా 50 మందికు కంటి ఆపరేషన్లు ను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ హేమంత్ కుమార్‌ను ప్రతి ఒక్కరూ అభినందించాలి. భవిషత్తులో కంటి ఆపరేషన్లు అవరమయ్యే వారు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేసుకోవచ్చునని సూచించారు. ఇటువంటి వైద్య సేవలు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించుకున్న 50 మంది సమక్షంలో డాక్టర్ హేమంత్ కుమార్ ను ఎమ్మిగనూరు ప్రముఖ వైద్యులు వై గౌడప్ప గౌడ్ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆర్కే ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హేమంత్ కుమార్ తండ్రి రాజేంద్ర ప్రసాద్, జీసస్ టెంపుల్ పాస్టర్ సోలోమన్, న్యాయవాది చార్లెస్, గీతామందిర్ సభ్యులు నటరాజ్ స్వామి తో పాటు కంటిఆపరేషన్లు చేసుకున్న 50మంది పాల్గొన్నారు.

## శాంతిరాం మెడికల్ కళాశాల పీజీ విద్యార్థినికి బంగారు పతకం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శాంతిరాం మెడికల్ కళాశాల మానసిక వైద్యశాఖ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మూర్తి 2025 సంవత్సరం నుంచి ఉత్తమ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థిలకు ప్రతి సంవత్సరం బంగారు పతకాన్ని ప్రధానం చేయడానికి ఒక ప్రోత్సాహక పతకాన్ని స్థాపించారు 2025 సంవత్సరంకు డాక్టర్ ప్రజ్ఞా అనే సైకియాట్రిస్టు పీజీ విద్యార్థినికి మూర్తి మెడల్ అందజేయడం జరిగింది. 20సంవత్సరాల పాటు ఈ బంగారు పతకాన్ని వార్షికంగా అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాంతిరాం సంస్థల చైర్మన్ శాంతిరాం మెడికల్ కళాశాల జనరల్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ శాంతిరాముడు హాజరై ఉత్తమ పీజీ విద్యార్థికి బంగారు పతకాన్ని అందజేశారు.



పిజి విద్యార్థినికి బంగారు పతకాన్ని అందజేస్తున్న శాంతిరాం మెడికల్ కళాశాల చైర్మన్ శాంతిరాముడు

కార్యక్రమంలో శాంతిరాం మెడికల్ కళాశాల వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ మాధవీలత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘురాం, ఎండి డాక్టర్ రవిబాబు, ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియల కోసం ఆర్థిక సహాయం

**ఆర్థిక సహాయం అందించిన బి.సి రాజారెడ్డి**



ఆర్థిక సహాయం అందజేస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లె మేజర్, న్యూస్:** బనగానపల్లె పట్టణం బి.సి కాలనీకి చెందిన పూల చిన్న సుబ్బరాయుడు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు వారి కుటుంబ సభ్యులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు అనారోగ్యంతో సుబ్బరాయుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో అంతక్రియలు చేసేందుకు సైతం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని కైప నాగేంద్ర బి.సి రాజారెడ్డి దృష్టికి తీసుకురాగా మానవతా హృదయంతో బి.సి రాజారెడ్డి సుబ్బరాయుడు అంతక్రియల కోసం వారి కుమారుడు రవికి ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నుషి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు మొదటి మెట్టు పదవ తరగతి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** భవిష్యత్తుకు మొదటిమెట్టు పదవ తరగతి పరీక్షలు అని గుడ్ షెఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ జి ఏసుదాసు, ప్రధానోపాధ్యాయుడు నరహరిలు తెలిపారు. శనివారం నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు వద్ద గల గుడ్ షెఫర్డ్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన పిల్లలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా పరిశుద్ధ జన్మోత్సవ రెండవ పున: ప్రతిష్ఠ వేడుకలు

**సకల జనులకు ప్రార్థనకు నిలయం పరిశుద్ధ జన్మోత్సవ ఆలయం : బిషప్ రైట్ రెవరెండ్ డా. తంటెపూడి జార్జి కోర్నేలీ**

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** పరిశుద్ధ జన్మోత్సవ ఆలయ రెండవ పున: ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల సి ఎస్ ఐ డయాసిస్ ఇన్చార్జిబిషప్, కృష్ణ -గోదావరి డయాసిస్ బిషప్, రైట్ రెవరెండ్ డాక్టర్ తంటెపూడి జార్జ్ కొర్నేలియస్ ఆయన సతీమణి రెవరెండ్ దాసరి జాషువా కుమారి ఉమెన్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ నంద్యాల డయాసిస్, కృష్ణ గోదావరి డయాసిస్ డీనరీ చైర్మన్.డా. పిఏ వరప్రసాద రావు డయాసిస్ వైస్ ప్రెసిడెంట్, మరియు నంద్యాల అధ్యక్ష ఖండంలోని క్రైస్తవ చర్చి ఫాదర్స్ అందరూ ప్రార్థన పూర్వకంగా ప్రారంభించారు. బోర్డులో శిలాఫలకములో ఉన్న భావాన్ని డయాసిస్ సెక్రెటరీ జక్కం స్టాండ్లీ విలియం చదివి వినిపించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గుడి ప్రదక్షిణ చేశారు. అప్పటి గుడినిర్మాణ దాత రెవరెండ్ డిండి శప్పర్డ్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థన చేయడం జరిగింది. అనంతరం గుడి ప్రదర్శనకు హాజరైన క్రైస్తవ సహో దర,సహోదరీలనుఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ సంతోష సమాధానాలతో మెలగాలని ఈ పరిశుద్ధ జన్మోత్సవ ఆలయము సకల జనులకు ప్రార్ధన నిలయముగా ఉండడం సంతోషదాయకమన్నారు సుమారు 1852 సంవత్సరాల క్రితమే ఈ గ్రామానికి క్రైస్తవ సేవ క్షేమంగా ఉండడం అందుకేనేమో ఇంగ్లాండ్ దేశంలో పుట్టిన కీర్తిశేషులు క్రైస్తవ మిషనరీ అయినా రెవరెండ్ రిచ్చర్డ్ డిండిషప్పర్డ్ ఈ మాసం పదో తేదీ 1855లో ఆ దేశంలో జన్మించి తన 22వ ఏటనే 1877వ సంవత్సరం భారతదేశమునకు వచ్చి ముత్యాల పాడు గ్రామాన్ని ప్రభువు పేరనఎంచుకొని సేవ చేయడం నిజంగా మనందరికీ గర్వ కారణంగా ఉంది. ఈ దేవాలయాన్ని ప్రతిష్ట చేయుటకు ప్రభు నాకిచ్చిన కృప గొప్పదన్నారు. ఈ గ్రామంలో ఈ దేవాలయ నిర్మాణాన్ని అప్పట్లో చేపట్టడం ద్వారానే ఈ గ్రామం ఆధ్యాత్మికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడం, ఎందరో ఈ గ్రామం నుండి క్రైస్తవ మత గురువుల గాను డాక్టర్ల గాను మంచి ఉన్నత చదువులు చదివి ప్రభు నామమున అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఈ గ్రామానికి జిల్లాలోనే మొట్టమొదటిగా విద్యాలయమును స్థాపించడం కూడా ఈ దొర చేయడం జరిగిందన్నారు. కావున మనమందరము ఈ దేవాలయాన్ని పరిశుద్ధ దేవాలయ ముగా భావించి ప్రతి ఒక్కరూ ప్రార్థన పూర్వకంగా ముందుకు సాగాలన్నారు. నంద్యాల డయాసిస్‌లో చరిత్ర గల దేవాలయం ఉండడం ఏసుక్రీస్తు ప్రభు మనకిచ్చిన భాగ్యమని అన్నారు. ఉన్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మి కంగా విద్యతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నంద్యాల బిషప్, దంపతులను ముత్యాలపా డు పాస్టేట్ చైర్మన్ రెవరెండ్ రామనాధుల ఆడమ్ ఇమ్మానియేల్ సంజీవరాజు, ఆయన సతీమణి రామనా ధుల అరుణకుమారి, సంఘ కాపరి, సంఘ పెద్ద మనుషులు, షెఫర్డ్ యూత్, ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది ఘనంగా సన్మానించారు.విందు భోజనాన్ని క్రైస్తవ సోదరీ సోదరీమణుల ందరికీ ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల అధ్యక్ష కండపు ప్రధాన కార్యదర్శి జక్కం స్టాండ్లీ విలియం, సహకార దర్శి పి సాల్మన్, ట్రెజరర్ రెవరెండ్ కొత్తమాసి జోసఫ్, అసోసియేట్ ట్రెజరర్ రెవరెండ్ ఎం చిరంజీవి, పిడిఓ బెల్ల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయమును ప్రతిష్ఠించి ప్రారంభిస్తున్న డాక్టర్ తంటె పూడి జార్జి కొర్నేలీయస్



క్రైస్తవలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బిషప్



గుడి ప్రదక్షిణ చేస్తున్న క్రైస్తవ మత గురువులు క్రైస్తవులు

# వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి

**-మండల వ్యవసాయ అధికారిని వి. ప్రమీల**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు సబ్సిడీలో కావాల్సిన రైతులు వారి గ్రామాలలోని రైతుసేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని వి ప్రమీల రైతులకు సూచించారు శనివారం మండల పరిధిలోని డబ్బ్యా కొత్తపల్లి గ్రామంలో రైతు సబ్సిడీలో తీసుకున్న రోట్వోటటర్ సామజిక తనిఖీ నిమిత్తం పరిశీలించి వ్యవసాయ



వ్యవసాయ పరికరాల పంపిణిలో పాల్గొన్న ఏ ఓ ప్రమీల సిబ్బంది

యంత్ర పరికరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతులు వచ్చే ఖరీఫ్ నాటికీ వారివారి పొలంలో మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని ఈ సంవత్సరానికి 690మట్టినామునా పరీక్షలు చేయడం జరుగుతుందని రైతులు తప్పనిసరిగా మట్టినామునా పరీక్షలఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని ప్రమీల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల టాపర్ విద్యార్థినికి బహుమతి ప్రదానం

**– సబ్-కలెక్టర్ చేతులుమీదుగా బహుమతులు ప్రధానం**


బహుమతులు అందుకుంటున్న విద్యార్థిని ఆఫ్రీన్

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలోని 10వ తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా విద్యార్థిని ఆఫ్రీన్ అనే విద్యార్థినికి బహుమతులు ప్రధానం చేశారు. 10వ తరగతి పరీక్షల్లో దుద్ది గ్రామ పాఠశాల నుండి 10వ తరగతి చదువుతున్న ఆఫ్రీన్ అనే విద్యార్థిని పరీక్షల్లో 600మార్కులుగాను 555మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీనితో సబ్-కలెక్టర్ భరద్వాజ్ చేతులుమీదుగా బహుమతుల ప్రధానోత్సవాన్ని అందజేశారు. మండల టాపర్‌గా నిలిచిన ఆఫ్రీన్ సబ్-కలెక్టర్ అభినందించి రాబోయే రోజుల్లో మంచిగా చదువుకోవాలని ఇలాగే మంచి మార్కులుతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినికి సూచించారు. అలాగే తమ పిల్లలను తల్లిదండ్రులు తప్పనిసరిగా చదివించాలని తండ్రి సబ్బీర్‌కు కూడా సూచించారు. అనంతరం సబ్-కలెక్టర్ భరద్వాజ్, డిప్యూటి డిఈఓ వెంకటరామిరెడ్డి చేతులుమీదుగా బహుమతులను విద్యార్థిని అందుకుంది. ఈ కార్యక్రమంలో దుద్ది పాఠశాల హెచ్.ఎం. రాముడు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు చేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, ఎన్‌టీఆర్ వైద్య సేవ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాలు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి ఐదేళ్ళకు రెన్యువల్ నిమిత్తం నెలరోజుల ముందే నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌టీఆర్ వైద్య సేవ కింద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించకుండా నగదు వసూలు చేసినట్లు 8 ఆసుపత్రుల్లో ఫిర్యాదులు నమోదయ్యాయని వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్‌ఓను ఆదేశించారు.


కలెక్టర్ చాంబర్‌లో వైద్య సేవలపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

చట్ట వ్యతిరేకంగా పరీక్షలు చేసిన వైద్యులకు మొదటి సారి తప్పుకు రూ.10వేలు, మూడేళ్ళ జైలుశిక్ష , రెండోసారి తప్పు చేస్తే రూ.50వేలు, ఐదేళ్ళు జైలు శిక్ష ఉంటుందన్నారు. మూడోసారి తప్పుచేస్తే వైద్యుల పేర్లు కౌన్సిల్ నుంచి పేరు తొలగించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించే వారికి జరిమానాలు, జైలు శిక్ష ఉంటుందన్నారు. ఈసమావేశంలో డిఎంఅండ్ హెచ్‌ఓ వెంకటరమణ, సీఐ సూర్యమౌళి, మదర్ సొసైటీ ఎన్‌జిఓ రామారావు, ఇన్‌చార్జి డిసిహెచ్‌ఎస్ డాక్టర్ లలిత, ఎన్ టిఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ డాక్టర్ రూపేంద్రనాథ్‌రెడ్డి, ఇన్‌చార్జి డెమో రవీంద్రనాయక్, జిల్లా మానిటరింగ్ అధికారి సుమలత, వంశీలు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దుశ్చర్యను ఖండించిన బి.సి ఇందిరమ్మ

**– కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న బి.సి ఇందిరమ్మ**

**బనగానపల్లెమేజర్,న్యూస్:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన పాక్ ఉగ్రవాద చర్యను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తీవ్రంగా ఖండించారు. ఇందుకు నిరసనగా బనగానపల్లె పట్టణంలో హిందూ ముస్లీంలు పలు కుల సంఘాలు గణేష్ ఉత్సవ కమిటీ, విశ్వహిందూ పరిషత్ , సమరసత సేవా ఫౌండేషన్, ముస్లీం పరిరక్షణ కమిటీ వంటి పలు సంస్థలు కలిసి నిరసన ర్యాలీని చేపట్టాయి. ఈ ర్యాలీలో బి.సి ఇందిరమ్మ పాల్గొని మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఇది సరైనది కాదని పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. కాశ్మీర్ లాంటి పర్యాటక కేంద్రానికి ఎంతో మంది వెలుతూ ఉంటారని అలాంటి వారిని మతం పేరుతో భార్య ముందే భర్తను చిన్న పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపిన ఉగ్రవాదులను వదిలిపెట్టకూడదన్నారు. అలాగే పాకిస్థాన్ తీవ్రవాదులు 26మంది హిందూ ప్రయాణికులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని వారికి తగిన శిక్ష విధించాలని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో అమరులైన వారికి ఆత్మశాంతి చేకూరాలని మోనం పాటించడం జరిగింది. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అద్యక్షులు టంగుటూరి శీనయ్య తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసులు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు, ముఖ్యమైన కూడలి ప్రాంతాలు, మోటర్ చెక్‌పోస్ట్‌లు, లాడ్జీలు, తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసులు జాగిలాలు మరియు బాంబ్ స్క్వాడ్ బృందాలతో రైల్వే స్టేషన్, బస్టాండ్లలో తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీసు స్టేషన్‌ల సిఐలు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కంభళదిన్నేలో అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ

**-కంభళదిన్నేలో మురుగు కంపు -పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కంభళదిన్నే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవుడంతో అస్తవ్యస్తంగా మారింది. గ్రామానికి ప్రధానంగా ఉన్న మురుగు కాలువలోఅయా వీధుల గుండా ప్రవహిస్తున్న వ్యర్థ పదార్థాలైన ప్లాస్టిక్ గ్లాసులు. ప్లాస్టిక్ కవర్లు. తినుబండారాలు ప్యాకెట్లు. చెత్త చెదారం నిండి పోవడంతో మురుగు కాలువ ప్రక్కన ఉన్న ఇళ్లలోకి దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కంభళదిన్నే టు ఎమ్మిగనూరుకు వెళ్ళే ప్రధాన రహదారికి ఓ వైపు ఉన్న మురుగు కాలువలో చెత్త చెదారం స్థంబించి పోవుడంతో గ్రామంలోని పలువీదులలో ఉన్న రోడ్డు పై మురుగు నీరు ప్రవహిస్తున్నగ్రామ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అలాగే గ్రామంలో అస్థవ్యస్థంగా ఉన్నమురుగు కాలువకు సిమెంటు డ్రైనేజీలు నిర్మించి మురుగునీరు పారుదల అయ్యేటట్టు చూడాలని పలువురు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శిని కోరుతున్నారు.

# నిర్మాణ పనులు పరిశీలించిన చైర్మెన్

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతబస్టాండ్ సర్కిల్ నందు నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ పై భాగంలో జరుగుతున్న నిర్మాణ పనులను శనివారం డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నిర్మాణాలకు సంబందించిన బిల్లులను ఇప్పటికే రూ.4.50కోట్లు మున్సిపాలిటీ చెల్లించిందని, మిగిలిన పనులు 15 రోజుల లోపు పనులు పూర్తి చేసి మున్సిపాలిటీకి అందించాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ డిఈ రఘు, ఏఈ సురేష్, టౌన్ ప్లానింగ్ అధికారి శబరీష్‌లు ఉన్నారు.


కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న చైర్మన్ సప్తశైల రాజేష్

# జే ఎఫ్ సీఎం కోర్టు మంజూరు చేయాలి..!

**- ఎమ్మెల్యేకు న్యాయవాదుల వినతి - మంత్రితో మాట్లాడి కోర్టుకు ఏర్పాటుకు కృషి**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో అడిషనల్‌గా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మంజూరు చేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యను న్యాయవాదులు కోరారు. శనివారం అల్లూరులో టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్రా శివానందరెడ్డి స్వగృహంలో నందికొట్కూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు జాకీర్ హుస్సేన్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శరబయ్య, న్యాయవాదులు భాస్కర్, చెరుకు వెంకటేశ్వర్లు,బలపాల కుమార్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతి పత్రం అందజేశారు . స్పందించిన ఎమ్మెల్యే రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్‌తో మాట్లాడి కోర్టు మంజూరు ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని న్యాయవాలు తెలిపారు.

# ఎస్ విఆర్ విద్యార్థిని వార్షిక భారీ ప్యాకేజ్‌తో ఉద్యోగానికి ఎంపిక

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఎస్‌విఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ లో చదువుతున్న విద్యార్థిని ఐశ్వర్య ప్రఖ్యాత సంస్థ ఆరడైన్ ప్రవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగ అవకాశాన్ని పొందారు. ఆమెకు 19.4 లక్షల వార్షిక ప్యాకేజ్ తో ఆఫర్ లేఖ అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ఎస్. వెంకటరామి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి ఐశ్వర్యను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, మరియు కళాశాల అకాడమిక్ మద్దతుతో ఈ గొప్ప విజయాన్ని సాధించగలిగారని వారు తెలిపారు.ఈ విజయంతో ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులకు కొత్త దిక్కుగా ప్రేరణ కలగనుందని, మరింత మంది విద్యార్థులు ఇటువంటి అంతర్జాతీయ స్థాయి అవకాశాలను పొందాలని వారు ఆకాంక్షించారు.



# విద్యార్థులు ఉత్తమ లక్ష్యంతో జీవితం మలుచుకోవాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణ, ఉత్తమ లక్ష్యాలతో జీవితం మలుచుకోవాలని జమాతె ఇస్లామి హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ పేర్కొన్నారు. ఎస్ఐఓ నంద్యాల యూనిట్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అచీవర్స్ మీట్‌లో సమద్ అభినందించారు. ఎస్ఐఓ అధ్యక్షులు హిద్దతుల్లా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సమద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవితం విలువైనదని విద్యార్థులు జాగ్రత్తగా ఉంటూ క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జకరియా, అఫీద్, యూనూస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Tenali Rama Krishna was very famous for his wit.**
In this sentence **Very - ? and His - ?** are...
1. Adverb, Adjective
2. Adjective, Adjective
3. Adjective, Pronoun
4. Adverb, Pronoun

**2. He had a huge garden in his back-yard.**
**Backyard -?**
1. Noun 2. Pronoun
3. Adverb 4. Adjective

**3. She had to draw water from a deep well to water the trees.**
**1. water - ? 2. water - ?**
1. Noun, Noun 2. Noun, Verb
3. Verb, Noun 4. Verb, Verb.

**4. While watering his garden, he saw two thieves hiding in the bushes.**
This is a/an :
1. Simple sentence
2. Complex Sentence
3. Compound Sentence
4. Complex – Compound Sentence.

**5. He saw two thieves hiding in the bushes. Hiding - ?**
1. Gerund
2. Present participle – verb
3. Present Participle – adjective
4. Verbal Noun.

**6. Quickly he got an idea. (Quickly - ?)**
1. Adverb of manner
2. Adverb of Frequency
3. Adverb of place
4. Adverb of degree.

**7. I heard that a ...................................... of thieves have entered the city.**
1. mob 2. Spectators
3. gang 4. squad

**8. Choose the word without suffix.**
1. famous 2. Kingdom
3. Gardens 4. Evening.

**9. All our valuable things ...................... (keep) in this box by us.**
1. Will keep
2. will have kept 3. will be kept
4. will be keeping.

**10. Choose the adjctive forming suffix among the following :**
1. –tion 2. –dom
3. –ful 4. –ness

**11. He was very famous for his wit and sense of humor.**
**Choose the incorrect statement regarding above sentence.**
1. This sentence has three nouns.
2. This sentence has two pronouns.
3. This sentence has two adjectives.
4. This sentence has one adverb.

**12. The students heard the conversation and became very happy.**
This sentence has :
1. Two main clauses
2. Two dependent Clauses.
3. One noun clause, one main clause.
4. One subordinate clause, one dependent clause.




**13. They waited patiently for Rama Krishna and his wife to put the box into the well.**
**This is a/an :**
1. Simple Sentence
2. Complex Sentence
3. Compound Sentence
4. Complex – compound Sentence.

**14. They packed the box. (Make it negative)**
1. They did not pack the box.
2. They did not packed the box.
3. They were not packed the box.
4. They had not packed the box.

**15. The couple entered ................... the house and slept.**
1. to 2. in
3. into 4. No preposition.

**16. After sometime, the audience rushed to the stadium.**
**After - ?**
1. Noun 2. Adverb
3. Preposition 4. Conjunction.

**17. They drew water from the well to get the treasure box .........................**
1. in 2. above
3. out 4. off

**18. They got the box. (Make it passive voice)**
1. The box was got by them.
2. The box is gotten by them.
3. They were gotten by the box,
4. The box had gotten by them.

**19. They were extremely shocked.**
**The word "Extremely" describes about :**
1. a noun 2. an adjective
3. a verb 4. an adverb

**20. Which of the following is a proper noun?**
1. Chocolate 2. Car
3. Samsung 4. Man

**21. What does not get a capital letter?**
1. Names of places 2. The word I
3. Names of holidays
4. All the middle of a sentence.

**22. Which plants are there?**
**"Which" in the above sentence is a/an :**
1. Pronoun 2. adverb
3. Adjective 4. Preposition.

**23. Do you have a bike?**
**make it negative.**
1. You have not a bike
2. Don't you have a bike?
3. Do you have not a bike?
4. You do not have a bike.

**24. What kind of .................... plant would you like to grow?**
1. a 2. an
3. the 4. No article.

**25. I want to reward both of you.**
**Both - ?**
1. Personal Pronoun
2. Indefinite pronoun
3. Relative Pronoun
4. Emphatic Pronoun

**26. Choose the suffix in the word "thieves".**
1. –s 2. –es
3. –ves 4. –eves.

**27. Thank you friends for helping my brother.**
The subject of the above sentence is :
1. you 2. I
3. friends 4. brother

**28. She says, "It will be safe here".**
Make it indirect speech.
1. She said that it would be safe there.
2. She said that it will be safe there.
3. She says that that will be safe there.
4. She tells that it would be safe there.

**29. Don't throw stones ......................... the dogs.**
1. to 2. at
3. in 4. on

**30. They were angry to see just some stones in the box. (some-?)**
1. Indefinite pronoun
2. Numerical adjective
3. Qualitative adjective
4. Quantitative adjective.

## ANSWERS

1.1, 2.1, 3.2, 4.1, 5.2, 6.1, 7.3, 8.4, 9.3, 10.3, 11.2, 12.1, 13.1, 14.1, 15.4, 16.3, 17.3, 18.1, 19.2, 20.3, 21.4, 22.3, 23.2, 24.4, 25.2, 26.3, 27.2, 28.3, 29.2, 30.2



**Karthik Nitturu**
English Faculty
Anantapur

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## డిసెంబరులో జరగనున్న పరీక్షల తేదీలు - వివరాలు

| నియామక పరీక్ష | నిర్వహణ తేదీ |
|---|---|
| క్లాట్ 2025 | డిసెంబరు 1 |
| ఐడీబీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ | డిసెంబరు 1 |
| ఆర్ఆర్బి ఆర్పిఎఫ్ ఎస్సై ఎగ్జామ్ | డిసెంబరు 2,3,9,12,13 |
| యూబీఐ లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఎగ్జామ్ | డిసెంబరు 4 |
| ఏపీ ఎన్ఎంఎంఎస్ ఎగ్జామ్ | డిసెంబరు 8 |
| ఎస్ఎస్సి జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ ఎగ్జామ్ | డిసెంబరు 9 |
| ఎస్ఎస్సీ స్టెనోగ్రాఫర్ ఎగ్జామ్ | డిసెంబరు 10,11 |
| సీటెట్ డిసెంబరు 2024 ఎగ్జామ్ | డిసెంబరు 14 |
| ఐబీపీఎస్ స్పెషలిస్ట్ ఆఫీసర్ మెయిన్స్ | డిసెంబరు 14 |
| టీజీపీఎస్సీ గ్రూప్-2 ఎగ్జామ్ | డిసెంబరు 15,16 |
| ఆర్ఆర్బీ జూనియర్ ఇంజనీర్ ఎగ్జామ్ | డిసెంబరు 16,17,18 |
| ఆర్ఆర్బీ టెక్నీషియన్ (గ్రేడ్-1,3) ఎగ్జామ్ | డిసెంబరు 19,20,23,24,26,28,29 |
| తెలంగాణ ఎంపీహెచ్ఎ (ఎఫ్) ఎగ్జామ్ | డిసెంబరు 29 |

# మే 1నుండి కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

**23 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు**

**మే 1వ తేదీ నుండి 31 వరకు..**

**మే 31వ తేదీ శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకట వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు "కళా సాధన -20 25"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం.మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది.ఈ శిక్షణ శిబిరంలో శాస్త్రీయ నృత్యం, ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం, చిత్రలేఖ నం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది.మే 31 వ తేదీన ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవి కృష్ణ ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8309735050, 9959307424

# శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో ఉన్న శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉద్యోగ మేళాలో 62మంది ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు కేంద్రంగా దాదాపు 10 కంపెనీలు ఈ ఉద్యోగమేళాలో పాల్గొనగా వీటిలో ఉద్యోగాల కోసం 130మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఉద్యోగ



కంపెనీల నుంచి వచ్చిన ప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

మేళాలో ఎన్‌ఐఐటి, రీసెల్యూట్, టాటాట్రెండ్, ప్రమోట్ పర్సనల్, పేటిఎం, జస్ట్ డయల్, ఎల్‌అండ్‌టి, ఎంఆర్‌ఎఫ్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈసందర్భంగా ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగల కోసం నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలో విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికి వచ్చిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. 130మంది విద్యార్థులు పాల్గొనగా 62మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి ఇంతియాజ్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ సాల్మన్

**సంజామలమేజర్,న్యూస్:** వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి పోచా రమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రమైన సంజామలలో మండల సర్వభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వివిధ శాఖల అధికారులు వారి శాఖ నివేదికను చదివి వినిపించారు. వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ఉన్న సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఆయా శాఖల నివేదికలను పరిశీలించి గ్రామాలలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు ఆయా శాఖల వారు గ్రామాలలో సమస్యలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపిడిఒ సాల్మన్, తహశీల్దార్ అనిల్ కుమార్, మాజీ ఎంపిపి రాజశేఖర్ రెడ్డి, రాధికారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, హౌసింగ్ ఎ.ఈ బాల చంద్రుడు తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీటి మునక ప్రాంతాల హక్కులను పరిరక్షించాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా వేలాది రైతులు భూములను త్యాగం చేశారని ఆ నీటి మునుపు రైతుల ప్రాంతాల హక్కులను పరిరక్షించాలని రాయలసీమ సాగు నీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి తెలిపారు. శనివారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నీటి మునక ప్రాంతాల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్ట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలకమని ఆ ప్రాజెక్ట్ కోసం వేలాది భూములను త్యాగం చేసిన రైతులు ఈ ప్రాంతవాసులే అని గుర్తుచేశారు. దాదాపు 66 గ్రామాలు మునకకు గురయ్యాయని ఆ గ్రామాల్లో ఉన్న స్థిర, చరాస్తులను వదులుకున్నట్లు తెలిపారు. వారి త్యాగం వెలకట్టలేనిదని ప్రభుత్వం ఆ నిర్వాహితులకు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వలేదని తెలిపారు. శ్రీశైలం జలాశయంలో 854 అడుగుల నీరు లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలలో నీరు నిల్వ ఉండటం లేదని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. ఈ మారుమూల గ్రామాలకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని అన్నారు. ఈ ప్రాంతంలో సిద్ధేశ్వరం వద్ద



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సాధన సమితి నాయకులు

కృష్ణా నదిపై అలుగు నిర్మాణం చేపడితే జలాశయంలో నీరు నిల్వ ఉండి ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. కృష్ణా నదిపై సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా ఈ నీటి మునక ప్రాంతాలను అభివృద్ధి చేయడం లేదని అన్నారు. పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఉమారాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వైఎన్ రెడ్డి, రాయలసీమ పార్టీ అధ్యక్షులు డా.నాగన్న, సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ కోఆర్డినేటర్ శంకర్ గౌడ్, సాయిరాం, అయ్యపు రెడ్డి, రాము, రహంతుల్లా, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**సంజామలమేజర్,న్యూస్:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో మృతి చెందిన భారతీయులకు కొవ్వొత్తుల ర్యాలితో నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని సంజామల మాదిగ పేటలో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి మిద్దె వెంకట రాముడు , మాదిగ జిల్లా నాయకులు చిన్న పెద్ద పెద్దన్న, కాణాల గ్రామ నాయకుడు సుంకన్న మాదిగ, పేరుసోమల నుండి బాల గుర్రం, సంజామల మాదిగ పేటలోని ప్రజలు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన తెల్పుతున్న దృశ్యం

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కొత్తకోట జడ్పీహెచ్ పాఠశాలలో 2006-2007పూర్వ విద్యార్థుల సమేళనం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26-04-2025 న2006-07 విద్యా సంవత్సరపు10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో 15సంవత్సరాల క్రితం పాఠశాలలో పని చేసిన పూర్వ ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయులతో మధురానుభూతులను పంచుకుని,పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రవీణ్ కుమార్, కె. తిమ్మప్ప, ఎస్. జాకీర్, సి. మాదన్న, ఎస్. కలాం మరియు ఇతర పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసులు నమోదు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గడిచిన 48 గంటల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 59 మంది, బహిరంగంగా మద్యం సేవించిన 198 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ప్రతి రోజు శాంతి భద్రతల పరిరక్షణ కొరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గడిచిన 48 గంటల్లో వాహన చట్టాన్ని ఉల్లంఘించి వాహనాలు నడిపిన 647 మందిని గుర్తించి రూ.3,08,725లు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా 139 మంది నుంచి రూ.65,090 జరిమానా రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. మట్కా, జూదంపై నిఘా పెట్టినట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే 100 లేదా 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

# పట్టణంలో పోలీసుల కార్డెన్ సెర్చ్


కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకు కార్డన్ సర్చ్ ఆపరేషన్‌ను పోలీసులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ సూచనలతో శనివారం వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు, చెరువు కట్ట ప్రాంతాల్లో వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి, టూ టౌన్ సిఐ ఇస్మాయిల్, ఎస్సైలు కార్డన్ సర్చ్ నిర్వహించారు. అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. శాంతి భద్రతలకు భంగం కల్పించినా, నేరాల్లో పాల్గొన్నా, గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వేసవికాలంలో ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలు వడదెబ్బ తగలకుండ తగు జాగ్రత్తలు పాటించాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలందరు ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు మాత్రమే ఉపాధి పనులకు హాజరు కావాలన్నారు. పని ప్రదేశాల్లో వడదెబ్బ తగలకుండ నీడను ఏర్పాటు చేసుకోవాలని, తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

# గురురాజ పాఠశాల విద్యార్థికి సన్మానం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** శ్రీగురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి నర్సి రెడ్డి ఇటీవల విడుదలైన పది ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించడంతో నర్సిరెడ్డిని విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రెడ్డి అభినందించారు. 600మార్కులకు గాను 597మార్కులు సాధించినట్లు డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలీఇపారు. డీఈఓ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పదిలో సాధించిన మార్కుల స్ఫూర్తితోనే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని తెలిపారు. షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలతకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి అత్యధిక మార్కులు సాదించారని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం వల్ల ఇంతటి ఘనత సాధించామని గుర్తు చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 590మార్కులకు పైగా ఆరుగురు, 580కు పైగా 33మంది, 550కు పైగా 109మంది, 500కు పైగా 256మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు.


విద్యార్థినిని సన్మానిస్తున్న డీఈఓ జనార్ధన్‌రెడ్డి

# విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం అవసరం

:- భావి తరాలకు మీరే మార్గదర్శకులు కావాలి
:- పదిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



విద్యార్థులను సన్మానిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకుని భావితరాలకు మార్గదర్శకులు కావాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆకాంక్షించారు. శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల 17మంది విద్యార్థులను కలెక్టర్ రంజిత్ బాషా సన్మానించారు. ఇందులో 600మార్కులకు గాను 597మార్కులు సాధించిన విద్యార్థులు 7మంది ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది పదిలో విద్యార్థులందరు ఉత్తీర్ణులు కావాలని ప్రత్యేకంగా కృషి చేశామని అందు కోసం తీసుకున్న చర్యల వల్ల ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు 2700, హిందీ పండిట్ ఉపాధ్యాయుల ఖాళీల సంఖ్య 375ఉన్నాయని వీటితో పాటు వలసల సమస్య ఉండడం వల్ల ఉత్తీర్ణత శాతంలో వెనుకబడినట్లు తెలిపారు. అయినప్పటికీ గత నాలుగేళ్లతో పోల్చి చూస్తే ఈ ఏడాది 3శాతం విద్యార్థులు అంటే 1000మంది విద్యార్థులు అధికంగా ఉత్తీర్ణత సాధించారన్నారు. జిల్లాలో 66శాతం ఉత్తీర్ణత సాధించామని ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సంస్కారంతో ముందుకు సాగాలని కోరారు. ఎన్ని ఆస్తులున్నా చదువు, సంస్కారమే ముఖ్యమని అన్నారు. పది తర్వాత విద్యార్థులు మంచి కెరీర్‌ను ఎంచుకునేందుకు వీలుగా పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి 'నైపుణ్య' అన్న పేరుతో హైదరాబాద్ 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ వారి ద్వారా 2నెలలు ఉచితంగా శిక్షణ తరగతులు ప్రారంభించామని ఈ తరగతులను మనబడి కర్నూలు యూట్యూబ్ చానెల్ ద్వారా వీక్షించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులందరిని సన్మానించి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. డిఈఓ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ జిల్లాలో 7మంది విద్యార్థులు 600మార్కులకు గాను 597మార్కులు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ కృష్ణారెడ్డి, ఏపి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి, వెల్దుర్తి బిసి వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ సబీనా, విద్యార్థుల తల్లిదండ్రులు,సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ కేసులలో రికవరీలు బాగా చేయాలి

:- దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలి :- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





అవార్డు అందుకుంటున్న సిఐ పి.శేషయ్య , సమావేశంలో పాల్గొన్న డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రాపర్టీ కేసులలో రికవరీలు బాగా చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణకు బాగా కృషి చేయాలన్నారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మేజిస్ట్రేట్‌లను కలిసి కేసుల పరిష్కారాలకు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి సమీక్షించి ఆరాతీశారు, అలాగే కేసు పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 4వేల సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ మహిళలపై నేరాలు జరుగకుండ చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల దుష్పలితాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం వివిద కేసులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి



మృతిచెందిన గిడ్డిగారి కళ్యాణ్ కుమార్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఇంటి నిర్మాణ పనులు చేసుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. గిడ్డి గారి కళ్యాణ్ కుమార్(30) తన ఇంటి నిర్మాణ పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు.

# నగరంలో పోలీసులు విస్తృత తనిఖీలు



పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి సంఘటన దృష్ట్యా జిల్లా పోలీసులు అప్రమత్తమై బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా పహల్గాం ఘటనను దృష్టిలో ఉంచుకుని చేస్తున్న దాడు ల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, లాడ్జి, షాపింగ్‌మాల్‌లలో డాగ్ స్క్వాడ్, బాంబు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోర్త్ టౌన్ సిఐ మధు సుదన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ కిశోర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

# మినిట్స్ బుక్‌ను కచ్చితంగా అమలు చేయాలి

:- ఎస్ఎస్ ట్యాంక్‌ను విస్తరించాలి
:- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
:- ఎంపి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగర ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను అధిగమించేందుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును విస్తరించాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు వెల్లడించారు. శనివారం ఎస్‌బిఐ కాలనీలో ఉన్న మున్సిపల్ నూతన కౌన్సిల్ హాల్ నందు మేయర్ బివై రామయ్య అధ్యక్షతన నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లతో పాటు ఎంపి పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పక్కన 130ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని ఆ భూమిలోనే సమ్మర్ స్టోరేజ్ నిర్మాణాన్ని చేపట్టి ప్రస్తుతం ఉన్న ఎస్ఎస్ ట్యాంకును విస్తరించి తాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులు అడిగిన సమస్యలను ఒక మినిట్స్ బుక్‌లో నమోదు చేసి ఆ తర్వాత నిర్వహించే సమావేశంలో సమస్యలను పరిష్కరించామని తెలిపిన తర్వాతనే సమావేశాన్ని నిర్వహించాలన్నారు. సభ్యులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నగరంలో ఏ వార్డులో చూసినా పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ సమస్య తలెత్తకుండ చూసుకుని కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండ చూసుకోవాల న్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గ పరిధిలోని 16వార్డుల నుండి నగరపాలక సంస్థకు అధిక ఆదాయం వస్తుందని అయినా ఈ వార్డుల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన శూన్యమన్నారు. తాగునీటి సమస్య కోసం రూ.115 కోట్లతో అమృత పథకం కింద చేపట్టే పనులను త్వరి తగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం గోరకల్లు రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ వేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ 16వార్డుల్లో ప్రస్తుతం ప్రజలు తాగునీటి సమస్యతో పాటు డ్రైనేజీ, వీదిదీపాల సమస్యలతో సతమతమవుతున్నారని ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే ఆనంద్ టాకీస్ ఎదురుగా హంద్రీనదిలో పార్కు ను ఏర్పాటు చేస్తున్నారని హంద్రీనదిని కాపాడాల్సింది పోయి రోడ్డు వేయడం, పార్కుల నిర్మాణం చేస్తే ఏం బాగుంటుందని ఈ విషయంపై ఎవరైనా కోర్టుకు వెళితే ఏం చేస్తారని ప్రశ్నించారు. మీరు చేసే చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, 3నెలలకోసారి సమావేశం నిర్వహిస్తున్నారు కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలో 38,39,40 వార్డులు ఉన్నాయని వాటిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ వార్డుల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండ ప్రధాన రహదారుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కెసి కెనాల్ మొత్తం మురుగునీటితో నిండిపోయిందని అధికారులు స్పందించి శుభ్రపరచాల న్నారు. వార్డుల్లో పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉందని డ్రైనేజీ కాలువలు నిండిపోతున్నాయని కాలువల్లో పూడికను తీసేసి బ్లీచింగ్ పౌడర్ వేసి దోమలు వ్యాప్తి చెందకుండ చూడాలన్నారు. తమ వార్డు పరిధిలోని బంజార కాలనీలో 20సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని వాటిని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. మూడు వార్డుల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని సమస్యను పరిష్కరించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం మేయర్ రామయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండ వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కమీషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ నగరంలో తాగునీరు, పారిశుద్ధ్యం సమస్య ఎక్కువగా ఉందని ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేటర్ల సమస్యలను ఒక మినిట్స్ బుక్‌లో ఎక్కించి తదుపరి సమావేశంలో వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం రూ.9.22కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, డిఈలు, ఏఈలు, కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి బస్తిపాటి నాగరాజు





మాట్లాడుతున్న మేయర్ బివై రామయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



సమావేశానికి హాజరైన కార్పొరేటర్లు